## ప్రజల సమస్యలకు పరిష్కార వేదికగా "పబ్లిక్ గ్రీవిన్స్ రిడ్రెస్సల్ (ప్రజా ఫిర్యాదుల పరిష్కారం)" కార్యక్రమం...

### ప్రజా ఫిర్యాదుల పరిష్కారంలో అలసత్వం చేయకండి.

### సోమవారం జరిగిన ప్రజా ఫిర్యాదుల పరిష్కారం కార్యక్రమంలో 41 ఫిర్యాదులు స్వీకరించిన జిల్లా ఎస్.పి తుషార్ డూడి,

ప్రజా భూమి ప్రతినిధి: చిత్తూరు





ప్రజా ఫిర్యాదుల పరిష్కారం కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, నిర్దేశించిన గడువులోగా ఫిర్యాదుదారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత పోలీసు అధికారులను జిల్లా ఎస్.పి తుషార్ డూడి, ఆదేశించారు. "ప్రజలు తమ సమస్యలపై న్యాయం పొందేలా నిబద్ధతతో పని చేయాలి". జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజలు, నేరుగా ఎస్.పి ని అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ మరియు అడ్మిన్ ఇంచార్జ్ ఎస్.ఆర్.రాజశేఖర రాజు ని మరియు చిత్తూరు ఈస్ట్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రామచంద్ర ని కలిసి తమ సమస్యలను విన్నవించుకున్నారు. "ప్రతి ఫిర్యాదును సమగ్రంగా పరిశీలించి, త్వరితగతిన విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేయడమే మా లక్ష్యం" అని ఎస్.పి అన్నారు. ఈ ఫిర్యాదులపై తక్షణ చర్య తీసుకొని ప్రజలు న్యాయం పొందేలా చూడాలని సంబంధిత పోలీసు అధికారులను ఆదేశించారు. "పోలీసులు ప్రజలకు అందుబాటులో ఉండి, వారి సమస్యలను చట్టబద్ధంగా పరిష్కరించాల్సిన బాధ్యత ఉంది," అని ఎస్.పి మరోసారి గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో మొత్తం 41 ఫిర్యాదులు అందాయి, వాటి వివరాలు... చీటింగ్ -- 3, కుటుంబ తగాదాలు -- 4, వేధింపులు -- 2, భూ తగాదాలు -- 11, డబ్బు తగాదాలు -- 7, చిన్న గొడవలు -- 5, పోలీసు సేవలు -- 3, బెదిరింపులు - 1, ఆస్తి తగాదాలు -- 5. ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## కోలా హలంగా భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

### రాఘవ కుప్పం హరీష్ రెడ్డి, బిజెపి పట్టణ అధ్యక్షులు

ప్రజా భూమి ప్రతినిధి :శ్రీకాళహస్తి టౌన్



భారతీయ జనతా పార్టీ రాష్ట్ర మరియు జిల్లా అధ్యక్షులు సూచనలతో, భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్ నాయకత్వంలో వారి సూచనలు మేరకు పార్టీ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు శ్రీకాళహస్తి పట్టణంలోని పలు చోట్ల జెండా ఆవిష్కరణ జరిగినది. రామసేతు బ్రిడ్జి దగ్గర,పూసల వీధి, త్రిసూలాంబ గుడి దగ్గర సీనియర్ నాయకులుచే ఆవిష్కరణ కోలాహలంగా జరిగినది. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ జన సంఘ్ం నుండి బిజెపి ఆవిర్భవించి 47 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా పార్టీ అంత్యోదయ స్ఫూర్తితో దేశంలోని అట్టడుగు సామాన్య ప్రజలకి రాజకీయంగా, ఆర్థిక ఫలాలు అందే విధంగా సుపరిపాలన లక్ష్యంగా, సేవయే పరమావధిగా , దేశమే ప్రథమం అంటూ జనసంఘ్ కాలం నుండి నేటి వరకు పార్టీ జెండాను మోసిన మహనీయుల త్యాగాలను స్మరించుకుంటూ . దేశ సేవకే అంకితమై, నిరంతరం శ్రమిస్తున్న కోట్లాది మంది భారతీయ జనతా పార్టీ కార్యకర్తలకు పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు చిలకా రంగయ్య, రాష్ట్ర కార్య వర్గ సభ్యురాలు కండ్రిగ ఉమా, మన ఊరు మన జెండా జిల్లా కన్వీనర్ మరియు జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు కూనాటి నాగ రాజు, జిల్లా అధికార ప్రతినిధి కొండేటి గోపాల్, జిల్లా ఉపాధ్యక్షులు మేలా గారం సుబ్రహ్మణ్యం రెడ్డి, శ్రీకాళహస్తి దేవస్థానం ప్రత్యేక ఆహ్వానితురాలు చాగణం శైలజ, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షులు ప్రజ్ఞశ్రీ, మండల అధ్యక్షులు ఏడం కృష్ణయ్య, భగీర్థి వెంకటేష్, సీనియర్ నాయకులు గరికపాటి రమేష్ బాబు, ఉమా సింగ్, కుప్పా ప్రసాద్, అమర్నాథ్, ఇమిడి శెట్టి మోహన్ రావు, కన్నా వెంకటేశ్వర్లు, మద్దు వాసు యాదవ్, పుణ్యం ఢిల్లీ కుమార్, కోనేటి అయ్యప్ప, చందు రాయల్, బాల, గోవర్ధన్, చొక్కాని రవిచంద్ర, యతీష్, సజ్జా హరీష్, కిరణ్ మణి,ఫ్లెక్సీ కృష్ణా రెడ్డి, శేషు కుమార్, పూనీత్, యస్వంత్, వహీదా బేగం,రవి రాయల్, ధనుష్, చోటు, కుమార్, దక్కిలి శివ, సిద్దు రాయల్, సుబ్రాయలు, తులసి, భాను, మనోహర్, అనిల్ కుమార్, హరి, కిరణ్, రాజా నరసింహులు, తదితరులు పాల్గొన్నారు.



## ఆన్‌లైన్ ఇన్వెస్ట్‌మెంట్ / ట్రేడింగ్ మోసాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి - జిల్లా ఎస్పీ తుషార్ డూడి

ప్రజా భూమి ప్రతినిధి :చిత్తూరు

ఇటీవలి కాలంలో ఆన్‌లైన్ ఇన్వెస్ట్‌మెంట్ మరియు ట్రేడింగ్ పేరుతో జరుగుతున్న సైబర్ మోసాలు గణనీయంగా పెరుగుతున్నాయని జిల్లా ఎస్పీ తెలిపారు. తక్కువ సమయంలో అధిక లాభాలు వస్తాయని చెప్పి, సోషల్ మీడియా, వాట్సాప్, టెలిగ్రామ్ వంటి వేదికల ద్వారా ప్రజలను మోసం చేసే సంఘటనలు ఎక్కువగా నమోదవుతున్నాయని పేర్కొన్నారు. ఈ మోసగాళ్లు మొదట ప్రజలను ఆకర్షించడానికి "స్టాక్ మార్కెట్ స్పెషల్ ట్రైనింగ్", "క్రిప్టో ఇన్వెస్ట్‌మెంట్ గైడెన్స్", "డబుల్ ప్రాఫిట్ స్కీమ్" వంటి పేర్లతో వాట్సాప్ లేదా టెలిగ్రామ్ గ్రూపులకు ఆహ్వానిస్తారు. ఆ గ్రూపుల్లో నకిలీ ట్రేడింగ్ స్క్రీన్‌షాట్లు, లాభాలు వచ్చినట్లు చూపే వీడియోలు, ఇతర సభ్యులుగా నటించే వ్యక్తుల ద్వారా నమ్మకం కలిగిస్తారు. మొదట చిన్న మొత్తంలో పెట్టుబడి పెట్టిస్తారు. ఆ తర్వాత నకిలీ యాప్ లేదా వెబ్‌సైట్ ద్వారా లాభాలు వచ్చినట్లు చూపించి మరింత డబ్బు పెట్టాలని ప్రోత్సహిస్తారు. తరువాత భారీ మొత్తంలో డబ్బు పెట్టిన తర్వాత, "టాక్స్ చెల్లించాలి", "విత్‌డ్రా ఫీజు", "సెక్యూరిటీ డిపాజిట్'' వంటి పేర్లతో మరింత డబ్బు అడుగుతారు. చివరకు బాధితులు డబ్బు వెనక్కి తీసుకోవడానికి ప్రయత్నిస్తే, అకౌంట్లు బ్లాక్ చేసి సంప్రదింపులు నిలిపివేస్తారు. ఈ విధంగా అనేక మంది ప్రజలు లక్షల రూపాయలు కోల్పోతున్నారు. కొంతమంది బాధితులు తమ జీవిత పొదుపులను కోల్పోయిన ఘటనలు పోలీసుల దృష్టికి వచ్చాయి. ఈ నేపథ్యంలో ప్రజలు అత్యంత జాగ్రత్తగా ఉండాలని ఎస్పీ గారు సూచించారు. ఎస్పీ సూచనలు: 1. తక్కువ సమయంలో అధిక లాభాలు వస్తాయని చెప్పే ఎటువంటి ఇన్వెస్ట్‌మెంట్ స్కీమ్స్‌ను నమ్మవద్దు. 2.అనుమానాస్పద వాట్సాప్ / టెలిగ్రామ్ గ్రూపుల్లో చేరవద్దు. 3. గూగుల్ ప్లే స్టోర్ లేదా



అధికారిక వెబ్‌సైట్లకు సంబంధం లేని యాప్‌లను డౌన్‌లోడ్ చేయవద్దు. 4.ఎటువంటి యాప్ లేదా వెబ్‌సైట్ ద్వారా డబ్బు పెట్టుబడి పెట్టే ముందు, ఆ సంస్థ నిజమైనదేనా అనే విషయాన్ని పూర్తిగా ధృవీకరించుకోవాలి. 5. తెలియని వ్యక్తుల సూచనలతో షేర్ మార్కెట్ లేదా క్రిప్టో ట్రేడింగ్ చేయవద్దు. 6. "విత్‌డ్రా ఫీజు", "టాక్స్ క్లియరెన్స్" వంటి పేర్లతో డబ్బు అడిగితే అది మోసమని గుర్తించాలి. 7. ఎవరైనా తమ బ్యాంక్ వివరాలు, ఓటీపీలు, పాస్‌వర్డ్లు అడిగితే ఇవ్వవద్దు. 8. ఇలాంటి మోసాలకు గురైతే వెంటనే 1930 సైబర్ హెల్ప్‌లైన్‌కు కాల్ చేసి లేదా సమీప పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలి. ప్రజలు సోషల్ మీడియాలో కనిపించే ప్రకటనలు, యూట్యూబ్ వీడియోలు లేదా తెలియని నంబర్ల నుండి వచ్చే కాల్స్ ఆధారంగా పెట్టుబడులు పెట్టకూడదు. అధిక లాభాల వాగ్దానాలు చేసే స్కీమ్స్ ఎక్కువగా మోసపూరితమైనవే కావచ్చని గుర్తుంచుకోవాలి. చిత్తూరు జిల్లా పోలీసులు సైబర్ నేరాల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు చేపడుతున్నారు. ఇటువంటి మోసాలకు పాల్పడే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు. ప్రజలు అప్రమత్తంగా ఉంటూ, ఇతరులను కూడా అవగాహన కల్పించాలని కోరారు.

## శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు ఖండన...

### కోట వినుత దంపతులకు టీడీపీ నేతల గట్టి హెచ్చరిక



ప్రజాభూమి ప్రతినిధి :శ్రీకాళహస్తి టౌన్



శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి పై జనసేన పార్టీకి చెందిన మాజీ, బహిష్కృత నేత కోట వినుత మరియు కోట చంద్రబాబు నాయుడు చేసిన అసభ్యకర వ్యాఖ్యలను తెలుగుదేశం పార్టీ నాయకులు తీవ్రంగా ఖండించారు. పోలీసు వ్యవస్థను ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి కి అనుకూలంగా "గుండాల్లా వ్యవహరిస్తున్నారు" అని కోట వినుత చేసిన ఆరోపణలు పూర్తిగా అసత్యమని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా శ్రీకాళహస్తి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో పార్టీ నాయకులు విజయ్ కుమార్ , కాసరం రమేష్ , నాగమల్లి దుర్గాప్రసాద్ , జి. గోపీనాథ్ , షకీర్ అలీ ,కే . సుధాకర్ రెడ్డి ,అలాగే మహిళా నాయకులు అనిత , సుమతమ్మ మాట్లాడుతూ జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ స్వయంగా పార్టీ నుంచి బహిష్కరించిన కోట వినుత పార్టీకి సంబంధం లేని వ్యక్తి అని పేర్కొన్నారు. ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి కి సంబంధం లేకుండానే, చట్టబద్ధంగా అనుమతులు లేని అక్రమ నిర్మాణాన్ని మున్సిపల్ అధికారులు కూల్చివేశారని తెలిపారు. చట్టపరమైన వ్యవహారాల్లో ఎవరైనా తప్పు చేస్తే, వారు తమ పార్టీ వారైనా సరే ఎమ్మెల్యే ఎప్పుడూ సహించరని అన్నారు. అలాంటి నిష్పక్షపాత నాయకుడైన సుధీర్ రెడ్డి పై అసత్య ఆరోపణలు చేయడం, అసభ్యకరంగా మాట్లాడడం అనేది పూర్తిగా అనైతికమని టీడీపీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. కోట వినుత మరియు ఆమె భర్త కోట చంద్రబాబు నాయుడు కి గట్టి హెచ్చరిక జారీ చేస్తూ, ఇకముందు ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి గురించి అసత్య ప్రచారాలు, అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించబోమని స్పష్టం చేశారు. అవసరమైతే అదే స్థాయిలో సమాధానం ఇస్తామని హెచ్చరించారు. అలాగే, ఈ ఘటనపై శ్రీకాళహస్తి 1వ పట్టణ పోలీస్ స్టేషన్‌లో కోట వినుత , కోట చంద్రబాబు నాయుడు పై ఫిర్యాదు నమోదు చేసినట్లు తెలిపారు. పోలీసులు చట్టబద్ధంగా వ్యవహరించి, సంబంధిత వ్యక్తులను అరెస్ట్ చేసి విచారణ జరిపి, ఇలాంటి కుట్రపూరిత రాజకీయాలకు చెక్ పెట్టాలని టీడీపీ నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## ఘనంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవం వేడుకలు

### మన ఊరు మన జెండా రెపరెపలాడిన కాషాయ జెండా

ప్రజా భూమి ప్రతినిధి, రామచంద్రపురం




రామచంద్రపురం మండలం లో భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు మండల కేంద్రంలో మండల అధ్యక్షుడు జనార్ధన్ నాయుడు ఆధ్వర్యంలో పార్టీ నాయకులతో కలిసి ఘనంగా చేశారు. ఇదే సందర్భంగా మన ఊరు మన జెండాను ఆవిష్కరించి కాషాయ జెండాను ఎగురవేశారు. అలాగే కార్యకర్తలు నాయకులు కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ ఆవిర్భావం తరువాతనే భారత దేశంలో హిందుత్వానికి రక్షణ కలిగిందని, మన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో అంథోదయ స్ఫూర్తితో సుపరిపాలన లక్ష్యంగా సేవయే పరమావధిగా, అంటూ దేశమే ప్రథమంగా అంటూ జన సంఘ కాలం నుండి నేటి వరకు పార్టీ జెండాను మోసిన మహనీయుల త్యాగాలను స్మరించుకున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కాయం హరినాథ్ రెడ్డి, ప్రభాకర్ నాయుడు, మునయ్య, గోపినాదరెడ్డి, రాజీవ్ రెడ్డి, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## నీటి భద్రతకు గ్రామస్థాయి శ్రీకారం -- పెద్దపాలవేడు చెరువుకు పునరుద్ధరణ చర్యలు ప్రారంభం

ప్రజా భూమి ప్రతినిధి బుచ్చినాయుడు కండ్రిగ

తిరుపతి జిల్లా బి. ఎన్ కండ్రిగ మండలంలో ని పెద్దపాలవేడు గ్రామంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టిన "నీటి భద్రత - సాగు నీటి సంఘాల బాధ్యత" కార్యక్రమాన్ని సోమవారం ఘనంగా ప్రారంభించారు. రాష్ట్రవ్యాప్తంగా ఏప్రిల్ 6 నుండి జూలై 5, వరకు 90 రోజులపాటు నిర్వహించే ఈ ప్రత్యేక కార్యక్రమం ద్వారా చెరువుల పునరుద్ధరణ, నీటి సంరక్షణ, భూగర్భ జలాల పెంపు లక్ష్యంగా చర్యలు చేపట్టనున్నారు. ఈ కార్యక్రమం నాలుగు దశల్లో అమలు కానుంది. మొదటి దశలో పనుల గుర్తింపు, కార్యాచరణ ప్రణాళికను 10 రోజుల్లో సిద్ధం చేయనుండగా, నిధుల మంజూరు ప్రక్రియను 5 రోజుల్లో పూర్తి చేయనున్నారు. అనంతరం 70 రోజులపాటు పనుల అమలు జరగనుండగా, చివరిగా 5 రోజులపాటు రిపోర్టింగ్, డాక్యుమెంటేషన్ చేపడతారు. ప్రారంభ కార్యక్రమంలో రైతులు, స్థానిక ప్రజల్లో నీటి సంరక్షణపై అవగాహన కల్పించారు. సమన్వయంతో తక్షణమే పనులు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులు సూచించారు. ఈ సందర్భంగా రైతులు తమ సమస్యలను వివరించారు. పెద్దపాలవేడు చెరువును అధికారులు, ప్రజాప్రతినిధులు పరిశీలించి, చేపట్టాల్సిన మరమ్మత్తులు, అభివృద్ధి పనులను గుర్తించారు. చెరువు పునరుద్ధరణతో సాగునీటి సమస్యలు పరిష్కారమవుతాయని, రైతులు ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు, చెంచు రామానాయుడు, మామిళ్ళపల్లి సుధాకర్ నాయుడు, సింగిల్ విండో అధ్యక్షుడు భాస్కర్ యాదవ్, మండల తహసీల్దార్, లక్ష్మీనారాయణ ఎంపీడీవో, వెంకటరత్నమ్మ ఇరిగేషన్ అధికారులు, నీటి సంఘం అధ్యక్షులు, రైతులు పాల్గొన్నారు.



## స్విమ్స్ ఆసుపత్రి కార్మికుల సమ్మెకు మద్దతు తెలిపిన.... తిరుపతి స్థానిక రిజర్వేషన్ పోరాట సమితి

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి.



స్విమ్స్ ఆస్పత్రి కాంటాక్ట్ కార్మికులు 39 రోజులుగా సిఐటియు ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో జీతాలు పెంచాలని చేస్తున్న రిలే నిరాహార దీక్షలో పాల్గొని వాళ్ళు చేస్తున్న పోరాటానికి తిరుపతి స్థానిక రిజర్వేషన్ పోరాట సమితి తరవున సంపూర్ణ సంపూర్ణ మద్దతు తెలియ చేయడం జరిగింది. 39 రోజులగా కాంటాక్ట్ కార్మికులు ఎండలో కూర్చొని ఉంటే స్విమ్స్ డైరెక్టర్ కి చీమ కుట్టినట్లు గా కూడా లేదు స్విమ్స్ కాంట్రాక్ట్ కార్మికులు శ్రమ దోపిడి వెట్టి చాకిరికి గురవుతున్నారు వెట్టి చాకిరీ చట్ట ప్రకారం నేరం కార్మికుల దగ్గర వెట్టి చాకిరి చేయించుకుంటున్న స్విమ్స్ ఆసుపత్రి ఉన్నతాధికారులపై వెంటనే క్రిమినల్ కేసులు నమోదు చేయాలి స్విమ్స్ డైరెక్టర్ అణిచివేత అధికమైతే తిరుగుబాటు తీవ్రం అవుతుంది కాంటాక్ట్ కార్మికుల న్యాయమైన కోరికలను వెంటనే తీర్చాలి లేకపోతే స్విమ్స్ మూసుకోవాల్సి వస్తుంది పెద్ద మనసుతో కాంటాక్ట్ కార్మికులకు జీతాలు 30 వేలకు పెంచాలని డిమాండ్ చేస్తున్నాం ఈ కార్యక్రమంలో సిఐటియు జాతీయ కార్యవర్గ సభ్యులు కందాలపు మురళి గారు జేఏసీ నాయకుల వెంకటేష్ .బుజ్జమ్మ వేణుగోపాల్ .తదితరులు పాల్గొన్నారు

## నాయుడుపేట లో శ్రీకాళహస్తి దేవస్థానం ఛైర్మన్ 'కొట్టే సాయి' పర్యటన.. ఘనస్వాగతం పలికిన టిడిపి నాయకులు ఎస్ జె జువెలరీ అధినేత పొట్లపూడి రాజేష్!

ప్రజాభూమి ప్రతినిధి: నాయుడుపేట



ఆత్మీయ కలయిక: శ్రీకాళహస్తీశ్వరుని ఆశీస్సులు నియోజకవర్గ ప్రజలపై ఉండాలని ఆకాంక్ష! శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి అధ్యక్షులు ఛైర్మన్ శ్రీ కొట్టే సాయి సోమవారం నాయుడుపేట పట్టణంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన తెలుగుదేశం పార్టీ యువ నాయకులు మరియు 'ఎస్.జె. జువెలరీస్' అధినేత పోట్లపూడి రాజేష్ వ్యాపార సంస్థను మర్యాదపూర్వకంగా సందర్శించారు.ఘన సత్కారం: తమ సంస్థకు విచ్చేసిన ఛైర్మన్ కొట్టే సాయి కి రాజేష్ సాదర స్వాగతం పలికారు. అనంతరం ఆయనను శాలువాతో ఘనంగా సత్కరించి, అభినందనలు తెలియజేశారు. శ్రీకాళహస్తి క్షేత్ర అభివృద్ధికి ఛైర్మన్ చేస్తున్న కృషిని రాజేష్ కొనియాడారు. భక్తులకు మరిన్ని మెరుగైన వసతులు కల్పించే దిశగా పాలకమండలి తీసుకుంటున్న నిర్ణయాలపై ఈ సందర్భంగా వారు చర్చించుకున్నారు. సంతోషం వ్యక్తం చేసిన ఛైర్మన్: రాజేష్ ఆత్మీయతకు సంతోషం వ్యక్తం చేసిన కొట్టే సాయి , శ్రీకాళహస్తీశ్వరుని కృపాకటాక్షాలు అందరిపై ఉండాలని ఆకాంక్షించారు. ఈ మర్యాదపూర్వక భేటీలో పలువురు నాయకులు, వ్యాపార ప్రముఖులు మరియు అభిమానులు పాల్గొన్నారు.

## మత్తు పదార్థాల నిర్మూలనకు ప్రజల సహకారం అత్యవసరం -- డీఎస్పీ శ్రీనివాసరావు...

ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట.



యువతే మార్పుకు మార్గదర్శకులు కావాలి సీఐ జయచంద్ర అన్నారు. వైబ్రెంట్స్ ఆఫ్ కలాం ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభమైన ప్రపంచంలోనే అతిపెద్ద మాదక ద్రవ్యాల నిర్మూలన ఉద్యమం "దండి మార్చ్ 2.0" సైకిల్ యాత్ర రేణిగుంట మీదుగా కొనసాగింది. ఉమ్మడి 13 జిల్లాలు, 100 నియోజకవర్గాల్లో నిర్వహిస్తున్న ఈ మహత్తర కార్యక్రమానికి సంఘీభావం తెలుపుతూ రేణిగుంట పోలీసులు యాత్రికులకు ఘన స్వాగతం పలికారు. డ్రగ్స్ ఫ్రీ ఆంధ్రప్రదేశ్ మిషన్‌కు మద్దతుగా తిరుపతి నుంచి విశాఖపట్నం వరకు సుమారు 1000 కిలోమీటర్ల మేర నిర్వహిస్తున్న ఈ సైకిల్ యాత్రలో పాల్గొన్న యాత్రికులు తిరుచానూరు రైల్వే స్టేషన్ వద్దకు చేరు కోగానే, రేణిగుంట డీఎస్పీ శ్రీనివాసరావు, సీఐ జయచంద్ర, ఎస్సైలు నాగరాజు, సుధాకర్, పోలీసు సిబ్బంది, విద్యార్థులు వారిని ఆహ్వానించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో డ్రగ్స్ వ్యతిరేక ప్రతిజ్ఞ చేయించగా, అనంతరం యాత్రికులతో కలిసి సైకిల్ ర్యాలీ నిర్వహించారు. డీఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ, మత్తు పదార్థాల నిర్మూలనకు ప్రజల సహకారం అత్యవసరమని పేర్కొన్నారు. యువత మత్తు పదార్థాల బారిన పడకుండా సమాజం మొత్తం బాధ్యతగా వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు. అవగాహన కార్యక్రమాల ద్వారా మాత్రమే ఈ సమస్యకు సమర్థవంతమైన పరిష్కారం సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. సీఐ జయచంద్ర మాట్లాడుతూ, యువతే సమాజ మార్పుకు మార్గదర్శకులని, వారు ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకొని మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. విద్యార్థులు, యువత, సామాజిక సంస్థలు చురుకుగా ముందుకు వచ్చి మాదక ద్రవ్యాల నిర్మూలనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. స్వాతంత్ర్య సమరయోధుడు మహాత్మా గాంధీ చేపట్టిన దండి యాత్ర స్ఫూర్తితో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం సమాజంలో సానుకూల మార్పు తీసుకురావడమే లక్ష్యంగా కొనసాగుతోంది. "డ్రగ్స్ వద్దు బ్రో -- సైకిల్ ముద్దు బ్రో", "డ్రగ్స్‌కు నో చెప్పండి -- జీవితానికి యెస్ చెప్పండి" వంటి నినాదాలతో యాత్ర ఉత్సాహంగా సాగింది. ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు, 7వ,విద్యార్థులు, యువత, సామాజిక కార్యకర్తలు పాల్గొని మత్తు పదార్థాల నిర్మూలనకు తమ వంతు సహకారం అందించారు



## చెరువుల మరమ్మత్తు భూగర్భ జలాలు పెంచడం లక్ష్యంగా ఆయకట్టు సభ్యుల సమావేశం

ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట.



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని చెరువులన్నీ నింపి భూగర్భ జల మట్టాన్ని పెంచడమే లక్ష్యంగా జల వనరుల సంరక్షణే లక్ష్యంగా 100 రోజుల ప్రత్యేక కార్యచరణగా నీటి భద్రత, సాగునీరు బాధ్యత లో భాగంగా ఆయకట్టు సభ్యులు సమావేశమయ్యారు, చెరువుల మరమ్మత్తు నీటి నిలువలపై అవగాహన సదస్సు నిర్వహించారు,, ఈ కార్యక్రమానికి టిడిపి నేత మాజీ పార్లమెంటు ఉపాధ్యక్షుడు చెర్లోపల్లి సుబ్రహ్మణ్యం రెడ్డి, మండల అధ్యక్షుడు ఐ ముని చంద్రారెడ్డి, నాగరాజు ఏఈఈ ఇరిగేషన్, ఎలమండ్యం గ్రామపంచాయతీ కార్యదర్శి ఏ సుజాత , ఎస్ కాలేషా ఇరిగేషన్ అసిస్టెంట్, అధికారులు, టిడిపి పార్టీ నాయకులు, నీటి ఆయకట్టుసంఘాల సభ్యులు , రైతులు, తదితరులుపాల్గొన్నారు.

